# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 129 | వరంగల్ | శుక్రవారం, 30 జనవరి 2026 | పేజీలు : 02






# సమ్మక్కకు స్వాగతం

- వనం నుంచి జనంలోకి వచ్చిన వనదేవత
- గాలిల్లోకి కాల్పులు జరిపి ఆహ్వానించిన ములుగు ఎస్పీ

చిలుకలగుట్ట వద్ద కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్క దేవతకు ముందుగా సమ్మక్క ప్రధాన పూజారుల ఆధ్వర్యంలో చిలుకల గుట్ట పైకి చేరుకొని తల్లికి దీపాదుప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు దనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ దివకర టి. ఎస్, జిల్లా ఎస్.పి సుధీర్ రాంనత్ కేకన్ గిరిజిన సంప్రదాయాలతో పూజలు నిర్వహించారు. అనంతరం మూడంచల భద్రత మధ్య గన్ ఫైరింగ్ తో చిలకల గుట్టలో రాత్రి 6.55 గంటలకు మేడారంకు సమ్మక్క తల్లి బయలు దేరి మేడారం గద్దెల పైకి రాత్రి చేరుకుంది. దీనితో మేడారం మహా జాతరలో ప్రధాన ఘట్టం ఆవిష్కృతం అవ్వడంతో భక్తులు పులకించి పోయారు.

పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | శుక్రవారం, 30 జనవరి 2026

# మేడారాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం..

- బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2500 కోట్లతో టెంపుల్ సర్క్యూట్ అభివృద్ధి
- 70 ఎకరాలలో కాటేజీలు, కళ్యాణ మండపం ఏర్పాటుకు చర్యలు
- రాష్ట్ర మంత్రి పొంగులేటి



**పాలకుర్తి వాణి, మేడారం :** మేడారంను ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కింద అభివృద్ధి చేసేలా శాశ్వత కట్టడాలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం మేడారం జాతర లోని మీడియా సెంటర్ వద్ద మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కుంభమేళా మరిపించే విధంగా లక్షలాది మంది భక్తులు ఇప్పటికే సమక్క సారలమ్మ జాతర కు విచ్చేసారని, 10 కిమి రేడియస్ పరిధిలో భక్తులు పెద్ద ఎత్తున కనిపిస్తున్నారని , జాతర ఏర్పాట్లను మంత్రి వర్యులు సీతక్క ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. జాతరకు 10 కిలోమీటర్ల రేడియస్ పరిధిలో రోడ్లను ఫోర్ లైన్ చేశామని అన్నారు. 29 ఎకరాల భూ సేకరణ చేసి మరో 40 పైగా ఎకరాల భూ సేకరణ జరుగుతుందని, 70 ఎకరాల వరకు సేకరించి అవసరమైన కాటేజీలు, వివాహాలు జరిపించుకునేందుకు వీలుగా కళ్యాణ మండపాలు, టాయిలెట్స్, జంపన్న వాగు పై శాశ్వతంగా చెక్ డ్యాం నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. 365 రోజులు జంపన్న వాగులో నీరు ఉండే విధంగా రామప్ప నుంచి లక్నావరం మీదుగా జంపన్న వాగుకు లింక్ చేసేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు.బాసర నుంచి భద్రాచలం వరకు 2500 కోట్లతో టెంపుల్ సర్క్యూట్ అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, టెంపుల్ సర్కిల్ మేడారం ను కూడా భాగస్వామ్యం చేస్తామని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న దేవాలయాలను సకల వసతులతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. మంత్రి దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ.. సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, సమాచార శాఖ సంయుక్త సంచాలకులు, డి.ఎస్. జగన్ , తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు నోటీసులు

## సిట్ విచారణకు హాజరవడంపై కేసీఆర్ క్లారిటీ



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** సిట్ పోలీసుల ముందు విచారణకు హాజరు కాలేనని, మరో తేదీని నిర్ణయం చేయాలని కేసీఆర్ సమాధానం ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూలు ప్రకటించడంతో ఆ ప్రక్రియలో బిజీగా ఉన్నందున నోటీసుల్లో పేర్కొన్నట్లుగా జనవరి 30న విచారణకు హాజరు కాలేనని ఏసీపీ వెంకటగిరికి కేసీఆర్ రాతపూర్వకంగా తెలిపారు. ప్రస్తుతం తాను ఎర్రవల్లిలో ఉంటున్నందున సీఆర్పీసీలోని నిబంధనల ప్రకారం తనను నివాసంలోనే విచారించాలని స్పష్టం చేశారు. నందినగర్ నివాసంలో తాను ఉండడం లేదని పేర్కొన్నారు. దీనికి తోడు సీఆర్పీసీలో ఫలానా స్థలంలో లేదా ఫలానా నగరం పరిధిలో విచారించాలనే నిబంధనేమీ లేదని గుర్తుచేశారు. ఈ కారణంగా హైదరాబాద్ పరిధిలోనే విచారణ అనేది వర్తించదని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ప్రీ షెడ్యూలు ప్రోగ్రామ్స్ ఉన్నందున పోలీసులు పేర్కొన్నట్లుగా జనవరి 30న హాజరు కావడం కుదరదన్నారు. పోలీసులు వారికి సౌకర్యంగా ఉండే ఏదైనా తేదీని ఫిక్స్ చేయవచ్చునని, ఎర్రవల్లి ఫామ్ హౌజ్‌లో విచారణకు తాను హాజరు కాగలనని పేర్కొన్నారు.



# జనంతో నిండిన మినీ మేడారం

## అమ్మవార్లకు మొక్కులు సమర్పించిన భక్తులు

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** జిల్లాలోని లింగంపల్లి, రంగరాయ గూడెం మినీ మేడారం జాతరకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకధాటిగా భక్తుల రద్దీ కొనసాగింది. అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించారు. పోలీసులు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.















# మేడారం జాతరలో భట్టి, మహేష్‌కుమార్‌గౌడ్

**పాలకుర్తి వాణి, మేడారం :** వన దేవతలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులు, పి.సి.సి. చీఫ్ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ దంపతులు.. ఆదివాసీ సాంప్రదాయ కళాకారుల నృత్య ప్రదర్శన ద్వారా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర రెవిన్యూ, హోసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు. గురువారం శ్రీ సమ్మక్క, సారలమ్మ లకు నిలువెత్తు బంగారం తో అమ్మవార్లకు మొక్కులు సమర్పించి అనంతరం సమ్మక్క సారలమ్మ లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిగ అభివృద్ధి చెందాలని తల్లులను వేడుకున్నామని తెలిపారు. చరిత్రాత్మక కట్టడాలు దేశప్రజల దృష్టి నీ ఆకర్షిస్తున్నాయని, గతం కంటే ఈ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారనీ పేర్కొన్నారు. వనదేవతలను తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల సుఖ సంతోషాలతో ఉంచాలని వేడుకున్నామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341